

## జాతిపితకు ఘననివాళులు

గరివిడి జనవరి 30, ప్రభాతవార్త

జాతి పిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా స్థానిక వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయ ప్రాంగణం లోగల మహాత్ముని విగ్రహానికి ఆర్య వైశ్య సంఘ ప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా ఆర్య వైశ్య సంఘ ఉపాధ్యక్షులు వివిఎస్ఎస్ఎన్ గుప్తా, గరివిడి ఆర్యవైశ్య సంఘ నాయకులు ఎస్.మురళి, జె.సత్యారావు,అప్పలరాజు,అమరా సతీష్ పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. గాంధీ దేశ స్వాతంత్ర్య సాధనకు ప్రాణాలర్పించిన మహోన్నత వ్యక్తి అని వక్తలు కీర్తించారు. శ్రీరాం నగర్ స్త్రీ శిశు సంక్షేమ కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బుద్ధిమాంద్యం,మూగ చెవిటి అంగవైకల్యం పాఠశాలలో పాఠశాల ఉపాధ్యాయులు పి.కుమార్, పాత్రుడు, అప్పలనాయుడు, మూర్తి గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసిశ్రద్ధాంజలి ఘటించారు. శ్రీరాం నగర్ ఎస్ డి ఎస్ స్వయం ప్రతిపత్తి కళాశాల వద్ద మహాత్ముని వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసిన కళాశాల యాజమాన్య ప్రతినిధులు శ్రద్ధాంజలి ఘటించారు. మౌనం పాటించి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎస్ డి ఎస్ స్వయం ప్రతిపత్తి కళాశాల ప్రిన్సిపాల్ అరికినశెట్టి రామకృష్ణ, ఎస్ఆర్ జె కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ ,శ్రీరాం నగర్ లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షుడు బొడ్డేపల్లి ప్రసన్న కుమార్, ఎన్ సి సి అధికారి సురేష్ తదితరులు పాల్గొన్నారు. కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటి పచ్చదనానికి శ్రీకారం చుట్టారు.

## యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలి..

### నాణ్యతలో రాజీ పడరాదు : కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి

కురుపాం,జనవరి 30, ప్రభాతవార్త



కురుపాం మండల కేంద్రంలో నిర్మితమవుతున్న ఆసుపత్రి, గురుకులం వసతి గృహ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్‌కుమార్ రెడ్డితో కలిసి ఆసుపత్రి, గురుకుల వసతి భవన నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనుల పురోగతిని పరిశీలించిన కలెక్టర్, నిర్మాణాల్లో నాణ్యత పాటించడంతో పాటు గడువులోగా పూర్తి చేయాలని అన్నారు. గిరిజన ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యమని, అందుకు తగిన విధంగా అధికారులు నడుచుకోవాలని పేర్కొన్నారు. సివిల్ పనులతో ఎలక్ట్రికల్, ప్లంబింగ్ పనులను సమాంతరంగా పూర్తిచేయాలని సూచించారు. జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నిధుల కొరత లేదని, పనుల్లో జాప్యం జరిగితే సంబంధిత కాం ట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నాణ్యత ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని, లేకుంటే చర్యలు తప్పవని అన్నారు. ఐటీడీఏ అధికారులు, సంబంధితశాఖల ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీ వెంకటేశ్వరస్వామి కల్యాణం

గరుగుబిల్లి, జనవరి 30, ప్రభాతవార్త

పవిత్ర నాగావళి నదీ తీరమున స్వయం వ్యక్తమై వెలసి ఉత్త రాంధ్రలో చిన తిరుపతిగా ప్రసిద్ధి చెందిన గరుగుబిల్లి మండలం తోట పల్లి శ్రీవెంకటేశ్వరస్వామి, పద్మావతి అమ్మవార్ల సామూహిక ఉచిత కళ్యాణ మహోత్సవము గురువారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగింది.శ్రీవెంకటేశ్వర స్వామి, పద్మావతి అమ్మవార్ల కళ్యాణమును జరిపిం చుకునేందుకు, కళ్యాణం ను తిలకించేందుకు పలు ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ప్రతి సంవత్సరం మాగశుద్ధ ఏకాదశి పర్వదినం రోజున ఆలయ ప్రాంగణంలో శ్రీవెంకటేశ్వరస్వామి, పద్మావతి అమ్మ వార్ల వార్షికకళ్యాణ మహోత్సవమును దేవస్థానం అధికారులు నిర్వ హిస్తు న్నారు. ఉదయం సుప్రభాత సేవ ఆరాధన, మంగళశాసనములు, విశేష హోమ ములు, శాత్తుమురై, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం 9 గంటలకు ఎదురు సన్నా హోత్సవముతో పాటు స్వామివారి తిరువీధి మహోత్సవ కార్యక్రమం జరిగింది. మధ్యాహ్నం ఆలయ ప్రాంగ ణంలో దాతల సహకారంతో అన్న ప్రసాద వితరణ కార్యక్రమమును నిర్వహించారు. ఈఏడాది శ్రీస్వామి వారి వార్షిక కల్యాణ మహోత్సవం తోటపల్లి దేవస్థానం అధికారులు, తోటపల్లి టెంపుల్స్ డెవలప్మెంట్ సేవా ట్రస్ట్ సమన్వయంతో నిర్వహించారు. ఈమేరకు పాంచరాత్రగమ ప్రతిష్టాపనాచార్య జొన్నాడ భట్టరు హరికృష్ణమా చార్యులు, రేజేటి పార్థసారథాచార్యులు తోటపల్లి శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయ ప్రధాన అర్చకులు వివి అప్పలా చార్యులు, వివి శశిధర్ సహకారముతో శ్రీవెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవోపేతము గా నిర్వహించడం జరిగిందని దేవస్థానం కార్యనిర్వాహణా ధికారి బండ్లమూడి శ్రీనివాస్ తెలిపారు. శ్రీస్వామి వారి కళ్యాణ మహోత్సవంలో కురుపాం నియోజకవర్గ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి, మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు, నిర్మల దంపతులు, రాష్ట్ర కొప్పల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ అక్కెన మధుసూదన రావు,రాష్ట్ర ప్రభుత్వ నాటక రంగ అకాడమీ డైరెక్టర్ అంబటి తవిటినాయుడు పార్వతీ పురం మన్యం జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు ద్వారపురెడ్డి శ్రీనివాసరావు, మండల టిడిపి కన్వీనర్ మరడాన నారాయణస్వామి, దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ మార్కొండ పకీరునాయుడు, ఎంపీటీసీ సభ్యులు మరడాన సింహాచలంనాయుడు తదితరులు పాల్గొని కళ్యాణం జరిపించుకున్నారు. అదే విధముగా కళ్యాణం సందర్భంగా ఆలయ ప్రాంగణమును విద్యుత్తు దీపాలం కరణలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. కళ్యాణంకు వచ్చే భక్తులు ఎటువంటి అసౌకర్యంకు గురికాకుండా ఉండేలా ఈవో బండ్లమూడి శ్రీనివాస్, తోటపల్లి టెంపుల్స్ డెవలప్మెంట్ సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ డొల్లు పారినాయుడు, సభ్యులు గెంబలి శ్రీరామచంద్రమూర్తి, గుంట్రేడ్డి చంద్రశేఖరరావు, తగుచర్యలు చేపట్టారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు ఉచిత ప్రసాదమును అందజేశారు. ఈకార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది గంట శ్రీధర్ నాయుడు, మార్కొండ మురళీ నాయుడు, మరిశర్ల బల రామునాయుడు, భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు లేబర్ కోడ్ల రద్దుకోసం పోరాటం సాగించాలి : ఐఎఫ్‌టియు రాష్ట్ర నాయకుడు వెంకటేశ్వర్లు

నెల్లిమర్ల, జనవరి 30, ప్రభాతవార్త



కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రూపొందించిన నాలుగు లేబర్ కోడ్ రద్దు కోసం కార్మిక వర్గం పోరాటం కొనసాగించాలని ఐఎఫ్టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.వెంకటేశ్వర్లు అన్నారు. నెల్లిమర్ల అమరవీరుల 32వ వర్ధంతి సభ గురువారం రాత్రి జరిగింది. ఈ సభకు రాష్ట్ర నాయకుడు వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. అంతకుముందు జరజాపు పేటలోని స్మారక స్థూపం వద్ద అరుణ పతాకం ఎగరవేసి, నెల్లిమర్ల యూనియన్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. 1994 పోలీస్ కాల్పుల్లో మృతి చెందిన కార్మికుల చిత్రపటాల వద్ద నివాళులర్పించారు. దేశంలో పరిపాలన సాగిస్తున్న ఆర్ఎస్ఎస్, బిజెపిల మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక హక్కులపై తన దాడిని తీవ్రపరిచిందన్నారు. దానిలో భాగంగా నాలుగు లేబర్ కోడ్లు అమలు చేయనున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని వివరించారు. రాష్ట్రంలో ఉన్న టిడిపి చంద్రబాబు నాయకత్వంలోని బిజెపి, జనసేనల కూటమి ప్రభుత్వం మరొక అడుగు ముందుకేసి 8 గంటల పనిని 10 గంటలకు పైగా సాగే పనిగా మార్చడానికి జీఓను తెచ్చిందని తెలిపారు. మహిళా కార్మికులు రాత్రి వేళల్లో, ప్రమాదకర పని స్థలాలలో పనిచేయడానికి అనుమతులు ఇచ్చింది. కార్మిక హక్కులను కాలరాయడంలో దేశంలో అందరికంటే ముందు ఉంటానని ఆచరణ పూర్వకంగా రుజువు చేసిందని విమర్శించారు. ఒకవైపు కార్మిక హక్కులపై దాడులు చేస్తూ, మరొకవైపు కార్పొరేట్ శక్తులకు కంపెనీ యజమానులకు అనుకూలంగా రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తూ ఉందని ఆయన విమర్శించారు. కానీ కార్మిక వర్గానికి, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మోసపూరితంగా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు.ప్రజలపై భారాలు మోపడానికే చూస్తున్నాయన్నారు. విజయనగరం జిల్లాలో ఎస్ కోట మండలంలో బొడ్డవర ప్రాంతంలో బాక్సైట్ రిఫైనరీ కోసం జిందాల్‌కు కేటాయించిన భూములను తిరిగి రైతులకు అప్పజెప్పుతానన్న టిడిపి హామీ అమలు కాలేదని గుర్తు చేశారు. ఐయఫ్‌టియు రాష్ట్ర నాయకులు యం. గోపాలం, ఐయఫ్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి గీత, ఉపాధ్యక్షుడు కాళ్ళ అప్పలసూరి, నెల్లిమర్ల జూట్ మిల్ కార్మిక సంఘం అధ్యక్షుడు నామాల తిరుపతిరావు, ప్రధాన కార్యదర్శి మద్దిల అప్పలనాయుడు అన్నారు. పిఓడబ్ల్యు రాష్ట్ర నాయకులు వెంకటలక్ష్మి, పార్వతి ఏఐకేఎంఎస్ రాష్ట్ర నాయకులు మల్లేష్, అరుణోదయా సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర నాయకులు బి. రామకృష్ణ,డి. ఏడుకొండలు పాల్గొని మాట్లాడారు.



## పీసీసీ చీఫ్‌ను కలిసిన డీసీసీ వైస్‌చైర్మన్

శృంగవరపుకోట, జనవరి 30, ప్రభాతవార్త

విజయవాడలోని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయంలో ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలను డీసీసీ వైస్ చైర్మన్ గడి బంగారు నాయుడు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి ధన్య వాదాలు తెలిపారు. ఈ సందర్భంగా విజయనగరం జిల్లాలో నిర్వహిస్తున్న పార్టీ కార్యక్రమాలు పార్టీ స్థితి గతులను షర్మిల దృష్టికి ఆయన తీసుకెళ్లారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మరింత కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారని డీసీసీ వైస్ చైర్మన్ బంగారు నాయుడు తెలిపారు.

## జడ్పీ పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవం

మక్కువ జనవరి 30 ప్రభాతవార్త



మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం వార్షికోత్సవం జరిగింది. జిల్లా పరిషత్ పాఠశాల పీఎం శ్రీ పాఠశాలగా ఎంపికైన కారణంగా ఈ కార్య క్రమం ప్రత్యేకంగా జరిపించటం జరిగింది. సంస్కృతి పేరుతో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు చాలా ఉత్సాహంగా వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలులో పాల్గొన్నారు. రంగవల్లుల పోటీలు, వివిధ రకాల వంటల పోటీలు ఈ కార్యక్రమనకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబిస్తూ నిర్వహించిన సాంకృతిక కార్యక్రమాలు చూపరులను అలరింపచేశాయి.ప్రధానోపాధ్యాయులు రోజా రాణి మాట్లాడుతూ ఏక్ భరత్ శ్రేష్ఠ భారత్ విశిష్టత, భారతీయ విలువలు, భిన్నత్వం లో ఏకత్వం గురించి వివరిస్తూ, పిల్లలందరూ ఆ విలువలను కలిగి ఉండాల్సిన అవసరం గురించి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



## యూరియా పంపిణీ

రామభద్రపురం, జనవరి 30, ప్రభాతవార్త

రామభద్రపురం గ్రామంలో యూరియా పంపిణీ చేయడం జరిగినది. మొదటదపా 24 టన్నుల యూరియా సరఫరా చేయడం జరిగినది. రెండవదపా 24 టన్నుల యూరియా పంపిణీ చేసారు. మొక్కజొన్న 30-40 రోజుల వయస్సులో 500ఎంఎల్ నానో యూరియా పిచికారీ చేయడం వలన పంటా ఆరోగ్యంగా ఉంటుంది అని మండల వ్యవసాయ అధికారి అమరా శివ తెలిపారు.

## బొబ్బిలి పురపాలక సంఘ కౌన్సిల్ ప్రత్యేక బడ్జెట్ అత్యవసర సమావేశంలో ఎమ్మెల్యే

బొబ్బిలి జనవరి 30 30 ప్రభాతవార్త



బొబ్బిలి పట్టణ ప్రజలకు సదుపాయాలు కల్పన ప్రధాన ధ్యేయం గా భావిస్తున్నానని స్థానిక ఎమ్మెల్యే ఆర్‌విఎస్ కే రంగారావు అన్నారు. 20 25 26. 26 27 సంవత్సరానికి బడ్జెట్ అర్చన ఆమోదం కొరకు కౌన్సిల్ ప్రత్యేక బడ్జెట్ మరియు అత్యవసర సమావేశం నిర్వహించారు. చైర్మన్ ఆర్ శరత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎక్స్ అఫీషియో మెంబర్గా ఆర్ వి ఎస్ కే రంగారావు పాల్గొన్నారు త్రాగునీటి సమస్య అభివృద్ధి రోడ్ల అభివృద్ధి ఆస్తి పన్ను వాణిజ్య పనుల వసూల్లో మెయిన్ రోడ్డు విస్తరణ చెరువులు పునరుద్ధరణ పర్యాటక రంగ అభివృద్ధి ఎస్సీ ఎస్టీలకు ప్రభుత్వం ఇచ్చిన కాలనీ పేర్లు మార్పు ప్రధాన ఆదాయ వేయ వివరాలు చెప్పురుస్తామని అన్నారు బొబ్బిలి పట్టణ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక అవసరమని అందుకు ప్రభుత్వం తరఫున తన పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు తనకు వచ్చిన 44000 మెజార్టీతో సుమారు 19 కేవలం బొబ్బిలిపట్నం నుంచి వచ్చిందని పట్టణ ప్రజలకు కావలసిన మౌలిక సదుపాయాలను కల్పించడం తన గురుతర బాధ్యతను అన్నారు బొబ్బిలి పట్టణానికి వచ్చే అన్ని అప్రోచ్ రోడ్లను ఎప్పటికీ కొంత మేరకు అభివృద్ధి చేశామని పూర్బాగ్ నుంచి తాడితల్లి గుడి వరకు ఉన్న రోడ్లు కూడా త్వరలో అభివృద్ధి చేస్తామని ఆయన ముక్తకంఠంతో తెలియజేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ విజయలక్ష్మి డిఇ ఏ ఎల్ తో పాటు సిబ్బంది అంత పాల్గొన్నారు.

## కుష్టి వ్యాధి పై అవగాహనా ర్యాలీ పాల్గొన్న పిహెచ్‌సి డాక్టర్

లక్కవరపు కోట జనవరి 30 ప్రభాతవార్త



మండలంలోని దాసులు పాలెం గ్రామంలో శు క్రవారం కుష్టి వ్యాధి నివారణపై అవగాహనా ర్యాలీ ఎల్ కోట పిఎచ్‌సి డాక్టర్ అనిల్ కుమార్ ఆధ్వర్యం లో నిర్వహించడం జరిగింది. డాక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలు ప్రకారం శుక్రవారం స్పర్శ కుష్టి వ్యాది అవగాహన కార్యక్రమం ప్రారంభిం చడం జరిగిం ది. ఈ కార్యక్రమం జనవరి 30 నుండి ఫిబ్రవరి 13/2/26 తేది వరకు అన్ని గ్రామలలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కుష్టి వ్యాధికి ట్రీట్మెంట్ వుందని కుష్టి వ్యాధి గ్రస్తుల పట్ల వివక్ష చూపకూడదని వ్యాధి లక్షణాలు అలాగే ఎలా నివారణ అవుతుందనే విషయాలపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు.

## కుష్టు వ్యాధి నిర్మూలనపై అవగాహన ర్యాలీ : గలావల్లి పిహెచ్‌సి

బలిజిపేట జనవరి 30 ప్రభాతవార్త



మండలం లో గలావల్లి పి హెచ్ సీ పరిధిలో గల శు క్రవారం ప్రపంచ కుష్టి వ్యాధి నిర్మూలన దినోత్సవం లో భాగంగా మండలంలో గలవిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో శుక్రవారం స్థానిక ఉన్నత పాఠశాల విద్యార్థులతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ బి రేవతి డాక్టర్ జి రిషికుమార్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు ప్రధాన వీధుల్లో నినాదాలు చేస్తూ ర్యాలీ చేశారు స్పర్శ లేని మచ్చ కుష్టి వ్యాధి కావచ్చని ఒంటిపై అలాంటి మచ్చలు ఉంటే వెంటనే వై ద్యాధికారులను సంప్రదించాలన్నారు కుష్టి వ్యాధిని ప్రాథమిక దశలో గుర్తించి మందులు వాడుకుంటే అంగవైకల్యం రాకుండా నివారించవచ్చు అన్నారు అందరూ అవగాహన కలిగి ఉండి సకాలంలో వైద్య సేవలు పొందాలన్నారు కార్యక్రమంలో ఈవో నరసింహులు హెచ్ ఎన్ వెంకటరమణ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## కోర్టు నిర్ణయించినా.. కోటా సరుకులు ఇవ్వలేదు : పత్తికాయ వలస డీలర్ ఆవేదన..

చీపురుపల్లి, జనవరి 30, ప్రభాతవార్త



గత 23 సంవత్సరాలుగా డీలర్గా పనిచేస్తున్న తనను గత రెండు సంవత్సరాలలో ఏడుసార్లు సస్పెండ్ చేసిన అధికారుల నుండి వేధింపులు తాళలేక కోర్టు నుండి అనుమతులు తెచ్చుకున్నప్పటికీ తనకు రావలసిన కోటా సరుకులను ఇవ్వడం లేదంటూ చీపురుపల్లి మండలంలోని పత్తికాయ వలస డీలర్ కొండ్రోతు ఈశ్వరరావు శుక్రవారం విలేకరులతో వాపోయారు. కోర్టు ఆదేశాల మేరకు ఈ నెల 26 నుండి వృద్ధులకు, వికలాంగులకు, సరఫరా చేయవలసిన రేషన్ సరుకులను విడుదల చేయాలంటూ కోర్టు అనుమతులను సైతం రెవెన్యూ అధికారులకు సమర్పించినప్పటికీ తనకు సరుకులను అందజేయలేదని ఆయన వాపోయారు. ప్రస్తుతం స్వయం సహాయక సంఘ నిర్వాహకురాలుగా పనిచేస్తున్న వారి పేరు ఆన్లైన్లో రాకపోయినప్పటికీ తనకు రావలసిన సరుకులను ఎందుకు నిలుపుదల చేశారో అధికారులు సమాధానం చెప్పాలని ఆయన నిలదీశారు. వివరణ.. ఈ సంఘటనకు సంబంధించి స్థానిక తాసిల్దార్, సిఎస్‌డిటిలను వివరణ కోరుటకు ప్రయత్నించగా వారు అందుబాటులో లేరు.

## కమ్యూనిటీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్సీ..

శృంగవరపుకోట,జనవరి30,ప్రభాతవార్త



మండలంలోని ముషిడిపల్లి పంచాయతీ దొర్లపాలెంలో మండల పరి షత్ నిధులు నుంచి మంజూరైన రెండు లక్షల రూపాయలతో నూతనంగా ఆధునికీకరించిన కమ్యూనిటీ భవనాన్ని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు శుక్రవారం ప్రారంభించారు.అలాగే ఎస్.కోటలోని మునసబు వీధిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు మండల పరిషత్ నిధుల నుంచి లక్ష రూపాయలతో మంచినీటి బోరుబావి ఏర్పాటుకు ఎమ్మెల్సీ శంకుస్థాపన చేశారు. ఎంపీపీ సోమేశ్వరరావు, వైస్ ఎంపీపీ ఇందుకూరి సుధారాణి, ఎస్.కోట సర్పంచ్ సంతోషికుమారి, మాజీ ఎంపీపీ ఒంటి అప్పారావు,పెదఖండేపల్లి సర్పంచ్ యాళ్ళ రమణ, ఎంపీటీసీలు సింహాచలం, దేముడు,నాయకులు బి.గోవింద్,సుంకర బుల్లి,మోపాడ శ్రీను,మురళీ రాజు,సన్యాసి రావు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ అహింస విధానాన్ని ప్రతి ఒక్కరు అనుసరించాలి

భోగాపురం, జనవరి 30, ప్రభా తవార్త



జాతిపిత మహాత్మా గాంధీ అహింసా విధానాలను ప్రతి ఒక్కరూ అనుసరించాలని ఏపీ మార్క్ ఫెడ్ చైర్మన్ టిడిపి నెల్లిమర్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కర్రోతు బంగారాజు అన్నారు. మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని మండలంలోని పోలిపల్లి గ్రామంలో తన స్వగృహం వద్ద శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి బంగారాజు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అహింసా విధానాలతోనే దేశ స్వాతంత్రం సాధించడంలో కీలకంగా పని చేశారని ఆయన గుర్తు చేశారు. మహాత్మా గాంధీ అనుసరించిన అహింస విధానాన్ని ప్రపం చ దేశాల మేధావులు ప్రశంసించారని అన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు, పాల్గొన్నారు.

## పోలిపల్లిలో ప్రజా దర్బార్

భోగాపురం, జనవరి 30, ప్రభాతవార్త



మండలంలోని పోలిపల్లి గ్రామంలో ఏపీ మార్క్‌ఫెడ్ చైర్మన్, నెల్లిమర్ల టిడిపి ఇంచార్జి కర్రోతు బంగారాజు తన ఇంటివద్ద ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించి కార్యకర్తలు,ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వినతులలో భూ సమస్యలు,సిసి రోడ్లు, కాలువలు, ఎలక్ట్రికల్, గత ప్రభుత్వంలో ఉపాధి కోల్పోయిన బాధితుల సమస్యలు గ్రామాల్లో మౌలిక వసతుల సమస్యలు,గత ప్రభుత్వంలో రీ-సర్వే వలన జరిగిన పొరపాట్లు భోగాపురం, ముంజేరు పరిసర గ్రామ ప్రజలు గ్రీన్ పార్క్ భూ సేకరణ ఆపాలని వారి సమస్యలు దరఖాస్తులు వినతుల్లో తెలుసుకున్నారు. బంగారాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలనుసారం ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నా మని అలాగే వారి సమస్యలను సంబంధిత అధికారులకు తెలియజేసి పరిష్కారం అయ్యేవిధంగా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మునిసిపల్ కమిషనర్‌కు సమ్మె నోటీసు అందజేత

నెల్లిమర్ల, జనవరి 30, ప్రభాతవార్త

నగర పంచాయతీ కమీషనర్, శానిటరీ ఇన్స్పెక్టర్లకు మున్సిపల్ కార్మికులు శుక్రవారం సమ్మె నోటీస్ అందించారు. మరణించిన, రిటైర్ అయిన కార్మికుల బిడ్డలకు ఉద్యోగాలు ఇవ్వాలని కార్మికులకు నష్టం చేసే 4లేబర్ కోడ్స్ ను, విద్యుత్ సవరణ, విత్తన సవరణ బిల్లులు, ఉపాధి హామీ చట్టంలో మార్పులను వ్యతిరేకిస్తూ కేంద్ర కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చా (520 సంఘాలు) ఇచ్చిన పిలుపుమేరకు జరుగును న్న దేశవ్యాప్త సమ్మెలో పాల్గొంటున్నామని సిఐటియు అనుబంధ ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అనుబంధ సంఘం నాయకులు తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం నెల్లిమర్ల నగర్ పంచాయతీ కమిషనర్ జనార్దన్ రావు, సానిటరీ ఇన్స్పెక్టర్ ఉమా భాస్కర్ లకు సమ్మె నోటీసు అందించారు. యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ.జగన్మోహన్రావు, ఉపాధ్యక్షులు టి.బాబురావు మాట్లాడుతూ ఎన్నికల ముందు మున్సిపల్ కార్మికులు రాష్ట్ర వ్యాప్తంగా 17 రోజుల సమ్మె సందర్భంగా నాటి ప్రభుత్వం ఇచ్చిన రాతపూర్వక హామీలకు నేటి కూటమి ప్రభుత్వం జీవోలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 12వ పిఆర్సి ప్రకటించాలని, పర్మినెంట్ ఉద్యోగుల సెలవు జీతాలు, డిఏ బకాయిలు చెల్లించాలని ఉద్యోగ భద్రత, పెన్షన్తో కూడిన రిటైర్మెంట్ బెనిఫిట్ ఇవ్వాలని, నెల్లిమర్ల నగర పంచాయతీలో మరణించిన ఇద్దరి కార్మిక కుటుంబాలకు తక్షణమే ఉద్యోగం ఇచ్చి ఖాళీలు భర్తీ చేయాలని, లేనిపక్షంలో ఫిబ్రవరి 12 తర్వాత కూడా తమ సమ్మె కొనసాగుతుందని తెలిపారు. సమ్మె నోటిస్ అందించిన వారిలో సంఘం నాయకులు డి రాము, టీ లక్ష్మి, బి. లక్ష్మి ,బంగారు రాము, శ్యామల ,శ్రీను, సీతారాం, వెంకటమ్మ, గౌరీ తదితరులు పాల్గొన్నారు.

విజయనగరం పార్వతీపురం మన్యం 25 వార్త

## మిర్తివలస - అరపాడ రోడ్డుకు రూ.2.40 కోట్లు మంజూరు: ఎఈ వి.రామమోహనరావు

బలిజిపేట జనవరి 30 ప్రభాత వార్త



మిర్తివలస - అరపాడ రోడ్డుకు రూ.2.40 కోట్లు నిధులు మంజూరయ్యాయని, త్వరలో పనులు ప్రారంభిస్తామని బలిజిపేట సహాయ కార్య నిర్వాహక ఇంజినీర్ వి.రామ మోహన రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 28వ తేదీన ఈనాడు దినపత్రికలో ప్రచురించిన శీర్షికపై ఆయన స్పందించి వివరణ ఇచ్చారు. మిర్తివలస జంక్షన్ నుండి అరపాడ గ్రామం. వరకు గల రోడ్డు సుమారు 4.6 కి.మీ పొడవున ఉందని అన్నారు. ఈ రోడ్డును పటిష్ట పరచుటకు రూ. 2.40 కోట్లు నిధులు మంజూరైనట్లు చెప్పారు. ప్రస్తుతం అంచనా టెండర్ దశలో ఉందని, గుత్తేరాదు, అగ్రిమెంట్ అయిన వెంటనే పనిని ప్రారంభిస్తామన్నారు. పెద మాయవలస రోడ్డు పంచాయతీ రాజ్ శాఖకు చెందిందని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## గిరిజన సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు

పార్వతీపురం, జనవరి 30, ప్రభాతవార్త



గిరిజన ప్రాంతాల నుండి వచ్చే వినతులపై ప్రత్యేక శ్రద్ధ వహించి, సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని పార్వతీపురం ఐటీడీఏ ఇంచార్జి ప్రాజెక్ట్ అధికారి సి.యశ్వంత్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐటీడీఏ కార్యాలయంలో నిర్వహించిన గిరిజన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో ఆయన పాల్గొని గిరిజనుల నుంచి అర్జీలను స్వీకరించారు. ఐటీడీఏ పరిధిలోని మారుమూల గిరిజన గ్రామాల నుండి వచ్చిన ప్రజలతో ఆయన మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా తాగునీరు, సీసీ రోడ్లు, ప్రజా మరుగుదొడ్లు, జనన ధ్రువీకరణ పత్రాలు, ఆధార్ అప్డేటింగ్‌కు సంబంధించిన 11 వినతులు అందాయి. అర్జీలు స్వీకరించిన అనంతరం సంబంధిత శాఖల అధికారులతో పీఓ సమీక్ష నిర్వహించారు. ప్రతి వినతిని ఆన్‌లైన్‌లో నమోదు చేసి, పరిష్కార స్థితిని ఎప్పటికప్పుడు దరఖాస్తు దారునికి తెలియజేయాలని స్పష్టం చేశారు. ఏపీఓ మురళీధర్, ఐటీడీఏ అధికారులు, పాల్గొన్నారు.

## ప్రతీ ఒక్కరూ గాంధీజీ అడుగుజాడల్లోనే నడవాలి..

శృంగవరపుకోట,జనవరి30,ప్రభాతవార్త..



ప్రతీ ఒక్కరూ జాతిపిత మహాత్మాగాంధీ అడుగుజాడల్లో నడ వాలని ఎస్.కోట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇన్ చార్జ్ ప్రిన్సిపాల్ కె.వాసుదేవరావు తెలిపారు.శుక్రవారం జాతిపిత మహాత్మా గాంధీ 78వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.అనంతరం వాసుదేవరావు మాట్లాడుతూ అహింసా, సత్యాగ్రహం,శాంతి మార్గాల ద్వారా భారత దేశానికి స్వాతంత్రాన్ని తీసుకువచ్చిన మహనీయులు మహాత్మాగాంధీ అని ఆయన కొనియాడారు. కార్యక్రమంలో అధ్యాపకులు బి.సంధ్యారాణి, కె.అప్పలరాజు,విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతిపిత మహత్మగాంధీకి ఘననివాళులు : టీడీపీ లీడర్స్

సాలూరు జనవరి 30 ప్రభాతవార్త



సాలూరు పట్టణ తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో ఉన్న జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహానికి టీడీపీ టౌన్ ప్రెసిడెంట్ నిమ్మాది.చిట్టి ఘనంగా నివాళులు అర్పించారు. శుక్రవారం బాపూజీ 78వ వర్ధంతి సందర్భంగా టీడీపీ లీడర్లతో కలిసి మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. అనంతరం మాట్లాడుతు శాంతి అహింసా అనే ఆయుధాలతో స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని ప్రజల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపిన మహాత్ముడని గాంధిజీని కొనియాడారు.అలాగే బాపూజీ వర్ధంతిని పురస్కరించుకొని ప్రతి ఏడాది జనవరి 30న అమరవీరుల దినోత్సవం దేశం నిర్వహిస్తుందని క్లారిటీ ఇచ్చారు.టీడీపీ నాయకులు కూనిశెట్టి బీమా,రాపాక నాగరాజు ఇంకా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం.. టిడిపి కార్యదర్శి మల్లిక నాయుడు

చీపురుపల్లి జనవరి 30 ప్రభాతవార్త



ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా ప్రజా దర్బారు నిర్వహిస్తున్నామని తెలుగుదేశం పార్టీ కార్యదర్శి కిమిడి మల్లికినాయుడు అన్నారు. శుక్రవారం చీపురుపల్లి టిడిపి కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాల నుండి ప్రజలను వచ్చిన వినతులను స్వీకరించి అక్కడికక్కడే అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరించాలని కోరారు.ప్రజల వద్ద నుండి స్వయంగా అర్జీలు స్వీకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యల తక్షణ పరిష్కారం కోసం సంబంధిత అధికారులతో మాట్లాడి ప్రజలకు భరోసా కల్పించారు. తెలుగుదేశం పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు ప్రజా సంక్షేమం కోసం కృషి జరుగుతుం దని ఈ సందర్భంగా ఆయన అన్నారు. అంతకుముందు చీపురుపల్లి గాంధీ బొమ్మ సెంటర్ జంక్షన్లో గల గాంధీ విగ్రహానికి గాంధీ వర్ధంతి సందర్భంగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు రౌతు కాము నాయుడు. ఆలయ కమిటీ చైర్మన్ గవిడి నాగరాజు , దన్నాన రామచంద్రుడు, జనసేన నాయకుడు విసనగిరి శ్రీనివాసరావు, చీపురుపల్లి గరివిడి మెరకముడ మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ వెల్ఫేర్ డే

పార్వతిపురం, జనవరి30, ప్రభాతవార్త



నిత్యం ప్రజాసేవలో నిమగ్నమై ఉండే పోలీస్ సిబ్బంది శాఖాపరమైన సమస్యల పరిష్కారానికి జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి, శుక్రవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీస్ వెల్ఫేర్ డే (గ్రీవెన్స్ డే) కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లాలోని పోలీస్ సిబ్బంది పాల్గొని వారికి ఉన్న సమస్యలను ఎస్పీకి విన్న వించుకున్నారు. సిబ్బంది నుండి విజ్ఞాపనలు స్వీకరించి, సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి, పరి ష్కారానికి చర్యలు చేపడతానని అన్నారు. ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా పోలీస్ సిబ్బంది శాఖాపరమైన సమస్యల పరిష్కారానికి, సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తామని అన్నారు. తనకు వచ్చిన విన్నపాల్లో పోలీసు సిబ్బంది బదిలీలు, ప్రమోషన్స్, అనారోగ్యపరమైన సమస్యలు, శాఖాపరమైన క్రమశిక్షణ చర్యల నిలిపివేయాలని కోరుతూ వచ్చినవే ప్రధానంగా ఉన్నట్లు ఎస్పీ అన్నారు. సిసి సంతోష్ కుమార్, పాల్గొన్నారు.

## గృహ నిర్మాణాలను వేగవంతంగా కట్టాలి : మండల ప్రత్యేక అధికారి విమలా రాణి

దత్తిరాజేరు జనవరి 29 ప్రభాతవార్త



మండలంలోని ప్రారంభం కానీ 125గృహనిర్మాలను లబ్ధిదారులతో వేగవంతంగా పూర్తి చేయాలని మండల ప్రత్యేక అధికారి ఐ సి డి ఎస్ పి టి విమల రాణి అన్నారు మండల పరిషత్ కార్యాలయంలో ఇన్చార్జ్ ఎంపీడీవో హౌసింగ్ అధికారులు మరియు ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో శుక్రవారం సమావేశం నిర్వహించారు ఈ సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ 85 ఇల్లులు లబ్ధిదారులు ఉగాది నాటికి పూర్తి చేసిగృహప్రవేశాలు చేసుకోవాలన్నారు అధికారులు లబ్ధిదారుల వద్దకు వెళ్లి గృహాలు ప్రారంభించమని చెప్పాలన్నారు ప్రధానంగా ఇంజనీరింగ్ అసిస్టెంట్లు బాధ్యతగా పనిచేసే లబ్ధిదారులతో గృహ నిర్మాణాలు వేగవంతంగా కట్టించాలని ఆమె తెలిపారు భూపాలరాజపురం గ్రామానికి వెళ్లి ఇల్లు పనులు ప్రారంభించాలని లబ్ధిదారులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ హరి కిరణ్ హౌసింగ్ ఏ.ఈ రాజేష్ పర్క్ ఇన్స్పెక్టర్ సత్యారావు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## విద్యార్థులు విద్యతో పాటు ఆటల్లోనూ రాణించాలి

గరివిడి జనవరి,30 ప్రభాతవార్త

విద్యార్థులు విద్య తో పాటు ఆటల్లోనూ రాణించాలని ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులనాయుడు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామమల్లిక్ నాయుడు అన్నారు. మూడు జిల్లాల చైతన్య పాఠశాలలు ఆటల పోటీలను డాక్టర్ బి ఎస్ రావు మెమోరియల్ జోనల్ స్పోర్ట్స్ మీట్ పేరిట స్థానిక చైతన్య పాఠశాల క్రీడా ప్రాంగణంలో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి.ఆటల పోటీలను ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులనాయుడు,టిడిపి రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్ నాయుడు ,చీపురుపల్లి డిఎస్పీ సూరాడ రాఘవులు తో కలసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు కంప్యూటర్ లో కాకుండా మైదానంలో ఆటలు ఆడాలన్నారు. కార్యక్రమంలో చైతన్య కళాశాలల ఏజీఎం ఎం.వి సురేష్,రీజినల్ అధికారి శ్రీనివాస్, ఎస్.రామినాయుడు,అకడమిక్ కో ఆర్డినేటర్లు బాల రాజు,వెంకట రమణ, డిఎస్పీ ఎస్.రాఘవులు, మాజీ ఎంపిపి పైల బలరాం, మండల టిడిపి నాయకులు ఎస్.సురేష్, గొట్టిముక్కల సత్తిరాజు, తూట శ్రీను,పాఠశాల ప్రిన్సిపాల్స్, మూడు జిల్లాల చైతన్య పాఠశాలల విద్యార్థులు, బోధకులు పాల్గొన్నారు. ఉత్సాహ వాతావరణంలో విద్యార్థులు ఆటలు పోటీల్లో పాల్గొని తమ ప్రతిభ ప్రదర్శించుకున్నారు.

